

RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్ కామారెడ్డి


నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ బుధవారం 28-08-2024 పేజీలు : 03 వెల ; 3.00

# జైలు నుండి కవిత విడుదల

## నేను వడ్డీతో సహా చెల్లిస్తా.....



- నేను జగమొండిని
- కొడుకుని ఎహత్తుకొని కన్నీళ్లు
- నేను వడ్డీతో చెల్లిస్తా.. అంటూ శపథం
- కొడుకును హత్తుకొని కన్నీళ్ళు పెట్టిన కవిత



హైదరాబాద్, ఆగస్ట్ 27 ( లోకంతీరు ) : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. మంగళవారం రాత్రి జైలు నుంచి బయటకు రాగానే.. స్వాగతం పలకడానికి సిద్ధంగా భర్త, కుమారుడిని చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. వారిద్దరిని హత్తుకున్నారు. మరోవైపు తిహార్ జైలు వద్ద బాణాసంచా పేల్చి బీఆర్ఎస్ శ్రేణులు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు ఐదున్నర నెలల తర్వాత కవితకు ఉపశమనం లభించింది.సుప్రీంకోర్టు బెయిల్ ఉత్తర్వులతో ఆమె తిహార్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఢిల్లీలో మీడియాతో బుధవారం మాట్లాడే సమయంలో ఆమె భావోద్వేగానికి గురయ్యారు. నన్ను అన్యాయంగా జైల్లో పెట్టారని, దీనిపై వడ్డీతో సహా వారికి చెల్లిస్తానని ఆమె శపథం చేశారు. నేను కేసీఆర్ కూతురునని, తెలంగాణ బిడ్డనని నేను తప్పు చేసే ప్రసక్తే లేదని ఆమె చెప్పారు. తాను 18 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను, ఎన్నో ఎత్తు పల్లాలు చూశాను. కానీ వ్యక్తిగతంగా కుటుంబానికి ఐదున్నర నెలలు దూరంగా ఉండటం నాకు చాలా బాధ కలిగించిందని కవిత తెలిపారు.నేను మొండిదాన్ని, మంచిదాన్ని నన్ను జగమొండిదాన్ని చేశారు. ఇప్పటి నుంచి ఇంకా బలంగా ప్రజాక్షేత్రంలో పని చేస్తామని కవిత పేర్కొన్నారు. కష్ట సమయంలో నాకు , మా కుటుంబానికి తోడుగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు కవిత కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కవిత హైదరాబాద్‌కు పయనం అయ్యారు. రేపు మధ్యాహ్నం ఆమె హైదరాబాద్‌లో తన నివాసానికి చేరుకుంటారు. కవితకు బెయిల్ లభించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

# గోషామహల్‌లో ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవనం



- 32 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం
- ఇప్పుడున్న ఉస్మానియా ఆస్పత్రి చారిత్రక కట్టడాల పరిరక్షణ
- స్పీడ్ ప్రణాళికలోని పనులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్ట్ 27 ( లోకంతీరు ) : హైదరాబాద్ లోని గోషామహల్‌లో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. అందుకోసం గోషా మహల్ పోలీస్ స్టేడియం, పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కలిపి దాదాపు 32 ఎకరాల స్థలాన్ని వెంటనే వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) ప్రణాళికలో ఉన్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి గారు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్పీడ్ జాబితాలో ఉన్న 19 పనుల్లో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం, 15 కొత్త నర్సింగ్ కాలేజీలు, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు, జిల్లాల్లో సమాఖ్య భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలను సీఎం గారు చర్చించారు.రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆసుపత్రి నిర్మాణానికి అనుభజ్ఞులైన ఆర్కిటెక్టులతో డిజైన్లు రూపొందించాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అక్కడికి చేరుకునే కనెక్టింగ్ రోడ్లను అభివృద్ధి చేయాలని, ఆసుపత్రి చుట్టూ నలు దిశలా రోడ్డు ఉండేలా డిజైన్ చేయాలని చెప్పారు.ఆసుపత్రికి అవసరమైన అన్ని విభాగాలతో పాటు అకడమిక్ బ్లాక్, నర్సింగ్ ఉద్యోగులకు హాస్టళ్లు కూడా నిర్మించేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. కార్పొరేట్ తరహాలో వైద్య విభాగాలు, సేవలన్నీ అక్కడే అందుబాటులో ఉండాలని సూచించారు.ఇప్పుడున్న ఉస్మానియా హాస్పిటల్ భవనాలను చారిత్రక కట్టడాలుగా పరిరక్షించే బాధ్యతను చేపడుతామని సీఎంగారు చెప్పారు. మూసీ రివర్ డెవెలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా అక్కడున్న భవనాలను పర్యాటకులను ఆకట్టుకునే చారిత్రక భవనాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు.గోషామహల్ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించినందుకు పోలీసు విభాగానికి ప్రత్నామ్నాయ స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పేట్లబుర్జులో ఉన్న పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, సిటీ పోలీస్ అకాడమీ, చుట్టూ ఉన్న స్థలాన్ని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




హైదరాబాద్, ఆగస్ట్ 27 ( లోకంతీరు ) : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారం తీసుకొని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

లోకంతీరు

RNI NO. TELTEL2018 76342

పేజి-2

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ బధవారం 28-08-2024 పేజీలు : 03 వెల ; 3.00

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**కామారెడ్డి జిల్లా , ఆగస్టు 27 ( లోకంతీరు ) :** ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని రాజంపేట మండలంలోని 17 మంది లబ్ధిదారులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంగళవారం అందజేసారు. రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, మాశెట్టి శ్రీధర్, సెక్రటరీ సంజీవ రెడ్డి, మండల నాయకులు బీరయ్య, సుధాకర్ రెడ్డి, సుభాష్ నాయక్, వివిధ గ్రామాల అధ్యక్షులు ఏనుగుల సాయిలు, శశికాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, గణేష్ నాయక్, మండల సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా , ఆగస్టు 27 (లోకంతీరు) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలువాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ ఆదర్శ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను చదవాలని సూచించారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాఠశాలలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదాశివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, తహసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎంఈఓ యోసేఫ్, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు భానుమతి, రాజశేఖర్, లింగమయ్య పాల్గొన్నారు.



# రుణమాఫీ రాని రైతుల ఫిర్యాదులు స్వీకరించాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా, ఆగస్టు 27 ( లోకంతీరు ) :** రుణమాఫీ రాని రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సదాశివ నగర్ రైతు వేదికలో మంగళవారం రుణమాఫీ రాని రైతుల వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ అందేవిదంగా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ కు ఆదేశించారు. రేషన్ కార్డు లేని రైతుల వివరాలు యూప్ వచ్చిన తరువాత నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో క్షున్నంగా పరిశీలించాలని సూచించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఏ ఈ ఓ కవిత, అధికారులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## - మోర్తాడ్ పోలీస్ వారి సూచన



**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ,ఆగస్టు 27 ( లోకంతీరు ) :**హొమోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై విక్రమ్ ఆద్వర్యంలో గణేశ్ ఉత్సవాల నిర్వహణా గురించి శాంతి కమిటీ నిర్వహించరు ఇట్టి శాంతి కమిటీ నందు మోర్తాడ్ మండలంలోని అన్నీ గణేశ్ మండపముల నిర్వహించు సభ్యులు మరియు గ్రామ పెద్దలు హాజరుకాగా వారిని ఉద్దేశించి ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ కుల మత బేదాలు లేకుండా గణేశ్ ఉత్సవాలను ప్రశాంతముగా జరుపుకోవాలని సూచించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## - బాల్కొండ సిఐ శ్రీధర్ రెడ్డి



**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి , ఆగస్టు 27 ( లోకంతీరు ) :** బాల్కొండ పోలీస్ స్టేషన్ లో సిఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలా నిర్వహణ గురించి శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు సిఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతు కుల మత బేధాలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు ఇందులో ఏ ఎస్సై రాజేశ్వర్ రెడ్డి,గణేష్ మండపముల నిర్వహించు సభ్యులు మరియు హిందూ ముస్లిం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో

# 35 కోట్లతో అమృత్ 2.0 స్కీం ద్వారా నీటి సరఫరా

**కామారెడ్డి జిల్లా , ఆగస్టు 27 ( లోకంతీరు ) :** అమృత్ స్కీం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో నీటి అవసరాలకోసం 4 ఈ ఎల్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్ లతో 47కిలో మీటర్ల పైప్ లైన్ తో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇవ్వబోతున్నామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మన ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి అత్యధికంగా నిధులు కేటాయించామన్నారు. మినీ ట్యాంక్ బండ్, పార్క్, డబల్ బెడ్ రూం ఇండ్లు, సీసీ రోడ్లు, డెనేజీ పనులు చేస్తున్నామని తెలిపారు.నేడు మనం శంకుస్థాపన చేసుకుంటున్న ఈ అమృత్ స్కీంతో మున్సిపల్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునిటీని అందిస్తామన్నారు.పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేస్తున్న మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యుల విగ్రహాలను పెట్టి వారిని గౌరవిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మెగా కంపెనీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# ముందుకు సాగని కళాశాల చదువులు

## - మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు

**కామారెడ్డి జిల్లా, ఆగస్టు 27 ( లోకంతీరు ) :** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు నెలలుగా మూడు సబ్జెక్టుల అధ్యాపకులు లేక ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం విద్యార్థి తల్లిదండ్రులు సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మంగళవారం కళాశాలకు వెళ్లి విషయమై కళాశాల ప్రిన్సిపాల్ అజమల్ ఖాన్ ను ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇంటర్ పరీక్షల సమయంలో కామర్స్, కెమిస్ట్రీ, హిందీ అధ్యాపకులు సస్పెండ్ అయ్యారని, వారి స్థానంలో మరొక అధ్యాపకులు రానందువల్ల బోధనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తమ పిల్లలకు మూడు నెలలుగా ప్రధాన సబ్జెక్టులకు సంబంధించి బోధన చేయకపోవడం వల్ల పిల్లలు ఇబ్బందులు గురి అవుతున్నారని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై జూనియర్ కళాశాల జిల్లా అధికారి సలాం కి ఫోన్ ద్వారా మాజీ జెడ్పిటిసి విషయం అడగగా అధ్యాపకులు లేని మాట వాస్తవమే అన్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా అవసరమైతే ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తీసుకొని బోధించాలని సూచించారు.అందుకు అధికారి జిల్లా విద్యాధికారి తో మాట్లాడి అలాంటి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారులు అలసత్వం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని రాజేశ్వరరావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల బీసీ నాయకుడు కలాలి సాయగౌడ్, కుప్రియాల్ గ్రామ బారాసా అధ్యక్షుడు గొలుసుల లింగం, పేరెంట్స్ కమిటి గద్దల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరుపై ఎక్కించాలి

## - రామరెడ్డి తహసిల్ అధికారుల నిర్వాకం

## - పురుగుల మందు తగిన బాధితుడు

**కామారెడ్డి జిల్లా , ఆగస్టు 27 ( లోకంతీరు ) :** జిల్లాలోని రామరెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన రైతు మంత్రి భగవాన్ తన యొక్క వారసత్వం భూమి తన తండ్రి మంత్రి మొగులయ్య పేరుపైన ఉన్న సర్వే నంబర్ 856/68 ఒక ఎకరం భూమిని తన పేరుపైన చేయడం లేదని రామారెడ్డి తహసిల్దార్, అధికారులు చేయడం లేదని మనస్థాపనతో మంగళవారం పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయం ముందు చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన రైతు మంత్రి భగవాన్ మీడియాతో మాట్లాడుతూ గత 10, 15 సంవత్సరాలుగా రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదని మా తండ్రి మంత్రి మొగులయ్య పేరుపైన ఉన్న ఒక ఎకరం భూమిని నా పేరు చేయమని అధికారుల చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మనస్థాపనతో పురుగుల మందు తాగి చనిపోవాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. అడిగినప్పుడల్లా చేస్తాను అనడం జరుగుతుంది. కానీ పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ చూపి వారసత్వానిగా వచ్చిన భూమిని నా పేరుపై చేయాలన్నారు.





లోకంతీరు
RNI NO. TEL/TEL/2018/76342
పేజి-3
నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ బుధవారం 28-08-2024 పేజీలు : 03 వెల ; 3.00

# భక్తి సమాచారం

## :: షోడశోపచార పూజ ::

పూజలు ఎన్నిచేసినా అన్నిటికీ పునాది వంటిది షోడశోపచార పూజ. 16 రకాల సేవలు మనం దేవతలకు అర్పిస్తున్నాం గనుక, దీని పేరు షోడశోపచార పూజ. దేవత మన ఎదురుగుండా ప్రత్యక్షంగా వుండదు. మరి మనం ఉపచారాలు ఎలా చేస్తాము?

పదహారు రకాల ఉపచారాలు/సేవలు షోడశోపచారాలు

1.ఆవాహనం,
2.ధ్యానం,
3.ఆసనం,
4.పాద్యం,
5.అర్ఘ్యం,
6.స్నానం–అభిషేకం,
7.వస్త్రం,
8.యజ్ఞోపవీతం,
9.గంధం,
10. అధాంగ పూజ,
11. ధూపం,
12. దీపం,
13.నైవేద్యం,
14.తాంబూలం,
15. నీరాజనం,
16. మంత్ర పుష్పం



1. ఆవాహనం: భగవంతుడిని పూజామండపానికి ఆహ్వానించడము.
2. ధ్యానం: భగవంతుడిపై పూర్తిగా మనసు లగ్నం చేసి పూజామండపం లోకి ఆహ్వానించి పూజించడానికి శ్లోకంతో చేసే సేవను ధ్యానం అంటారు.
3. ఆసనం: రత్నాలంకృతమైన బంగారు సింహాసనాన్ని అధిష్టించి పూజలందుకొమ్మని ఆసనం సమర్పించడం.
4. పాద్యం: పాదాలు(కాళ్ళు) శుభ్రపరుచుకోవడానికి నీరందించడాన్ని పాద్యం అంటారు.
5. అర్ఘ్యం: చేతులు శుభ్రపరుచుకోవడానికి నీరు అందించడాన్ని అర్ఘ్యం అంటారు.
6. అభిషేకం: స్నానికి జలం సమర్పించడాన్ని అభిషేకం అంటారు. దేవునికి పంచామృతం (తేనె, ఆవు పాలు, ఆవు నెయ్యి, పెరుగు, పంచదార) స్నానం అత్యంత ప్రీతికరమైనది. ఈ ఏడు పదార్థాలతో స్నానం చేయించి తర్వాత మళ్ళీ శుద్ధమైన జలంతో స్నానం చేయించడాన్ని అభిషేకం అంటారు.
7. వస్త్రం: అభిషేకం తరువాత దేవునికి సమర్పించే వస్త్రాలు
8. యజ్ఞోపవీతం: యజ్ఞోపవీతం సమర్పించడం.
9. గంధం: దేవునికి గంధం, అక్షతలు మరియు పుష్పాలు సమర్పించడం.
10. అధాంగ పూజ: దేవుని అన్ని అవయవాలను కీర్తిస్తూ పూజ సమర్పించడాన్ని అధాంగ పూజ అంటారు.
11. ధూపం: అగరవత్తులు మరియు ధూపం సమర్పించడం.
12. దీపం: దీపాన్ని వెలిగించి దేవుని ముందువుంచడము
13. నైవేద్యం: భగవంతునికి సమర్పించే భక్ష్య భోజ్యాలను నైవేద్యం అంటారు.
14. తాంబూలం: భక్ష్య భోజ్యాలతో సంతుష్టుడైన దేవునికి, తాంబూలం సమర్పించడం.
15. నీరాజనం: దేవునికి కర్పూరంతో హారతి ఇస్తారు
16. మంత్రపుష్పం: మంత్ర సహితంగా చేసే సేవనే మంత్రపుష్పం అంటారు.

ఇన్ని సేవలూ పూర్తి అయ్యాక, చేసిన పూజలో గాని, చదివిన మంత్రాలలో గాని తప్పులున్న మన్నించమని, ఉచ్చారణ దోషాలున్నా, భక్తి లో ఎటువంటి లోపము ఉండదని అపరాధ క్షమాపణ చెప్పుకుని "పునరాగమనాయచ" అంటూ మళ్ళీ రమ్మని చెప్పి మరీ సాగనంపుతారు.

# తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఏకగ్రీవం

- నేటితో ముగిసిన నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ
- ఇండిపెండెంట్ పద్మరాజన్ నామినేషన్ తిరస్కరణ
- దీంతో ఏకగ్రీవమైన అభిషేక్ మను సింఘ్వీ

హైదరాబాద్, ఆగస్ట్ 27 ( లోకంతీరు ) : తెలంగాణ రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఎన్నికఏకగ్రీవమైంది. రాజ్యసభ



ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణకు ఈరోజుతోగడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి సింఘ్వీ,ఇండిపెండెంట్‌గా పద్మరాజన్ నామినేషన్ దాఖలు చేశారు.ఎమ్మెల్యేలు ఎవరూబలపరచకపోవడంతో పద్మరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో సింఘ్వీఏకగ్రీవమయ్యారు. సింఘ్వీ తరపున కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ఎన్నికల అధికారి నుంచి ధృవీకరణ పత్రం తీసుకుంటారని తెలుస్తోంది.సింఘ్వీగతంలో రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 2006, 2018లోఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఈ ఏడాది మార్చిలో హిమాచల్‌ప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పోటీ చేసి ఓడిపోయారు. బీజేపీ అభ్యర్థి చేతిలోఆయన ఓటమి చవిచూశారు. ఇప్పుడు కేకే రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో సింఘ్వీ ఏకగ్రీవమయ్యారు.

# బాంసెఫ్ 11 వ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయండి

కామారెడ్డి జిల్లా , ఆగష్టు 27 ( లోకంతీరు ) :హొబి వి ఎం ఆధ్వర్యంలో కామారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో బాంసెఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రలను మంగళవారం విడుదల చేశారు.ఈ సందర్బంగా భారతీయ విద్యార్థి



మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతు సెప్టెంబర్ 1 తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బాంసెఫ్ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తో కరపత్రాలను విడుదల చేసారు. ఈ దేశంలో ఈవీఎం లను రద్దు చేయాలనీ కొన్ని సంవత్సరాలుగా బాంసెఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నమన్నారు. ఈవీఎం హ్యాకింగ్ చేసే అవకాశలు చేలానే ఉన్నాయని నిరూపించారు. అందుకే ఈవీఎంలను రద్దు చేయాలని, ఓబీసీల కులాదారిత జన గణన వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేయడం ఆపాలని జాతీయ విద్యా విధానం 2020 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు.కావున ఈ మహాసభలను విజయవంతం చేయాలనీ కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో కళాశాల బివియం బాద్యులు శివ కుమార్, శ్రవణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా కి ఎన్ హెచ్ ఆర్ సి, కమిటీ మద్దతు

- జిల్లాలో హైడ్రా కొనసాగాలని కలెక్టర్‌కు వినతిపత్రం




కామారెడ్డి జిల్లా , ఆగస్టు 27 ( లోకంతీరు ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని కొనసాగాలని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాలో కూడా కొనసాగించాలని కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ హైడ్రాకు మద్దతు తెలుపుతూ మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కార్యక్రమం హైదరాబాద్ తో పాటు జిల్లా లో కూడా నిర్వహించాలని, అక్రమ కట్టడాల కూల్చివేత పై జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ గతంలో జిల్లాలో అక్రమ కబ్జాలు, అక్రమ కట్టడాలు ఎన్నో ఉన్నాయని వాటిపైన కూడా జిల్లాలో హైడ్రా కార్యక్రమం నిర్వహించి అక్రమాలనుకట్టడాల పై చర్యలు తీసుకోవాలని, పేద ప్రజలకు మేలు చేసే విధంగా చేయాలనికోరారు. యధావిధిగా ప్రతి జిల్లాలో కూడా హైడ్రా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీజిల్లా అధ్యక్షులు మైపాల్, జనరల్ సెక్రటరీ విజయ భాస్కర్ రావు, నర్సింలు,జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షులు రవీందర్, శ్రీకాంత్,సందీప్, భరత్, రాజా గౌడ్, సాయికుమార్, బాల నర్సు, తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -